VISALAANDHRA Phone 6376 ఉదయం Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 100 | విజయవాడ 20—7—1967 గురువారం [6 పేజీలు 12 పై.

700593

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు. 4-35
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

జమ్మూలో బస్సు ప్రమాదం 20 మంది మృతి

జమ్మూ, జూలై 19

[illegible] ఈ దుర్ఘటన జరిగింది.

ఈ బస్సు నేటి ఉదయం జమ్మూ నుండి [illegible] బయలుదేరింది. ఇందులో డ్రైవర్, క్లీనర్‌తోసహా 25 మంది వున్నారు. డ్రైవర్ క్లీనర్ ఇద్దరూ మరణించారు.

ఏకసభ్య వేతన కమిషన్ నివేదిక తతంగం

స్థానిక సంస్థల ఉద్యోగులు మరో ఆరు నెలలు ఆగాలట

శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

మిగతా నివేదిక పైపై చేసేపనే పూర్తికాని వైనం

హైదరాబాద్, జూలై 19

ఏకసభ్య వేతనసంఘం నివేదిక ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలకు మాత్రమే పరిమితమయిందనీ, స్థానిక సంస్థలు, ఇతర సంస్థలలో పనిచేసే ఉద్యోగుల వేతనాలపై నివేదిక తయారీకి మరో ఆరుమాసాల కాలం పడుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

శ్రీ వావిలాల అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి యీ ప్రకటన చేశారు.

ఈ నివేదికను సభలో ప్రవేశపెట్టడాన్ని 'రేపుమాపు' అంటూ జాప్యం చేయడం సమంజసంగా లేదు అని శ్రీ సి. వి. కె. రావు విమర్శించారు.

శ్రీ టి. నాగిరెడ్డి ప్రభుత్వం వేతనసంఘం నివేదికను వెల్లడించడంలో జాప్యం చేస్తున్న దిన్నప్పుడు ముఖ్యమంత్రి ఆ దేమీ లేదు అన్నట్లు హాస్యవిన్యాసం చేశారు.

అసలా వేతన సంఘం పరిశీలనాంశాలేమో ప్రభుత్వం చెప్పాలని కమ్యూనిస్టు పక్షసభ్యులు శ్రీ కొండుగంటి గోవిందరావు అన్నా, ఆ వివరాలన్నీ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులోనే వున్నాయని ముఖ్యమంత్రి సమాధానం యిచ్చారు.

కనీసం ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగుల మేరకైనా ముఖ్యమంత్రి చెబుతున్న నివేదిక సమగ్రంగా వుంటుందా! అని శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ప్రశ్నించారు.

స్థానిక సంస్థల ఉద్యోగులకు సంబంధించిన నివేదిక 1977 నాటికైనా వస్తుందా అని శ్రీ టి. నాగిరెడ్డి అడిగారు.

'బృహత్ గ్రంథం'

ప్రస్తుత నివేదిక భాగమే 1600 పేజీలు వుంది. దానిని టైపు చేయడానికి ఆరుగురు టైపిస్టుల్ని పెట్టాం అని ముఖ్యమంత్రి సమాధానం యిచ్చారు.

దేశీయ భాషలలోనే విద్యాబోధన

సూత్ర ప్రాయంగా కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, జూలై 19

అన్నిస్థాయిలలోను, వ్యవసాయం, ఇంజనీరింగ్, న్యాయశాస్త్రం, వైద్యం, సాంకేతిక శాస్త్రం మున్నగు అన్ని పాఠ్యాంశాలలోను, విద్యాబోధనను దేశీయ భాషలలోనే సాగించాలని కేంద్ర ప్రభుత్వం సూత్ర ప్రాయంగా ఆమోదించినట్లు కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

హృషికేశ్ బదరీనాథ్‌ల మధ్య మోటర్ రోడ్డుపై ఒక జీపు గంగానదిలో పడిపోయిన కారణంగా నలుగురు వ్యక్తులు మరణించారు.

శ్రీ చాగ్లా కైరో రాక

కైరో, జూలై 19

ప్రధాని ఇందిరా గాంధీ నుండి ఈజిప్టు అధ్యక్షులు నాజర్‌కు భారత విదేశాంగ మంత్రి చాగ్లా ఒక సందేశం తెచ్చారని కైరో రేడియో ప్రకటించింది.

కైరోలో శ్రీ చాగ్లా రెండురోజులు వుంటారని ఆ రేడియో తెలిపింది. పశ్చిమాసియా పరిస్థితిపై ఈజిప్టు నాయకులతో చాగ్లా చర్చలు జరుపుతారు.

కైరో వచ్చిన కొద్దిసేపటిలో శ్రీ చాగ్లా ఈజిప్టు ఉపాధ్యక్షులు జకారియా మొహియుద్దీన్‌ను కలుసుకున్నారు.

రష్యా సరిహద్దులలో చైనా రెడ్‌గార్డుల ఆగడాలు: 'ప్రావ్దా' వెల్లడి

మాస్కో, జూలై 19

చైనా-సోవియట్ సరిహద్దులలో చైనా రెడ్‌గార్డులు సాగిస్తున్న ఆగడాలను 'ప్రావ్దా' నేడు వెల్లడించింది.

సోవియట్ సరిహద్దు రక్షక భటులపై అనేక సందర్భాలలో రెడ్‌గార్డులు దాడులు జరిపారని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' వివరించింది.

కొన్ని సందర్భాలలో 1000 మంది చైనా రెడ్‌గార్డులు ఒక సమూహంగా సోవియట్ భూభాగంలోకి ప్రవేశించి, ఆగడాలు జరిపిన సంఘటనలు కూడా కలవని ఆ పత్రిక తెలిపింది.

[illegible] నగరం పక్కగా గల ఉస్సూరీ నది [illegible] గడ్డ కట్టుకుపోయిన సమయంలో ఈ రెడ్‌గార్డులు వారి నడక, ప్రయాణాల పైన సోవియట్ భూభాగంలోకి జొరబడ్డారు. ఈ రెడ్‌గార్డులు తమ ప్రయత్నాలను సోవియట్ సరిహద్దు రక్షక భటుల పైనా [illegible]. రక్షక భటులు ఒక పద్ధతిగా నిలబడి, ఈ ప్రయత్నాలను నిరోధించారు.

[illegible] పాత్రానందుకు పీటిని [illegible] అనకం సాధ్యంకాదని ఆ పత్రిక వివరించింది. అయితే, సోవియట్ సరిహద్దు రక్షకభటులు ఎంతో ధైర్యాన్ని, పట్టుదలను ప్రదర్శించవలసి వచ్చిందని ఆ పత్రిక పేర్కొన్నది.

సోషలిస్టు దేశాలతో ఒప్పందాలు రద్దు: చైనా చర్య

మాస్కో, జూలై 19

[illegible]

సాగర్‌పై శాసనసభలో చర్చ

ముఖ్యమంత్రి సుముఖత

హైదరాబాద్, జూలై 19

నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమస్యపై శాసనసభలో యీరోజున అయినాసరే రెండు గంటలపాటు చర్చ జరపడానికి ముఖ్యమంత్రి తన ఆమోదం తెలిపారు.

సాగర్ ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు తీసుకున్న తాజా వైఖరి కారణంగా రాష్ట్ర శాసనసభకు యీ విషయమై తన అభిప్రాయాలు తెలిపే అవకాశం యివ్వాలంటూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ సి. వి. కె. రావు, శ్రీమతి [illegible] చేసిన డిమాండ్‌పై ముఖ్యమంత్రి యీ ప్రకటన చేశారు.

అమెరికా దురాక్రమణను ఖండించండి!



వియత్నాం సంఘీభావ దినోత్సవం నేడే

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నుండి 36 గురు శాసనసభ్యుల నిష్క్రమణ

296 గురు సభ్యులున్న సభలో కాంగ్రెస్ బలం 139 కి పడిపోయిన స్థితి

భోపాల్, జూలై 19

మధ్యప్రదేశ్ కాంగ్రెసు శాసనసభాపార్టీ నుంచి 36 గురు సభ్యులు ఈ రోజు నిష్క్రమించారు. నిష్క్రమించినవారిలో ఒకరైన శ్రీ బ్రజలాల్ వర్మ ఈ 36 గురు పేర్లను విద్యాపద్దుపై చర్చ జరుగుతుండగా శాసనసభలో ప్రకటించారు.

[illegible]

పాక్ ఉద్యోగి బహిష్కరణ

గూఢచారి పనులు జరుపుతున్నందుకు

న్యూఢిల్లీ, జూలై 19

ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయంలోని [illegible] శ్రీ నజీర్ అహమ్మద్ గూఢచారి పనులు జరుపుతున్నారని 48 గంటల్లో దేశం విడిచిపెట్టి వెళ్ళాలని భారత ప్రభుత్వం ఆదేశించింది.

నిష్ప్రయోజనమైన కార్మికశాఖ ఉనికి

లోక్‌సభలో శ్రీమతి మైత్రేయిబోస్ విమర్శ

ధరలు, లాభాలపై ఆంక్షలు లేకుండా వేతన స్థంభనకు ప్రభుత్వం పూనుకోదని కార్మిక మంత్రి

న్యూఢిల్లీ, జూలై 19

ప్రస్తుత పరిస్థితిలో కార్మికశాఖ వున్నా, దానివల్ల ప్రయోజనం ఏమిటో, ఎవరికీ అర్థంగావటం లేదని, అందువల్ల కార్మికశాఖ పద్దుకింద ఖర్చుకు ఎంత స్వల్పమొత్తం మంజూరు చేసినా అది దండుగగానే కనపడుతున్నదని ఐ. యన్. టి. యు. సి. ఉపాధ్యక్షురాలు డాక్టర్ మైత్రేయిబోస్ ఈరోజు లోక్‌సభలో కార్మికశాఖ పద్దుపై జరిగిన చర్చలో పాల్గొంటూ అన్నారు.

కార్మిక మంత్రిత్వశాఖ పనిని ఇంతవరకు అర్థం చేసుకోలేకపోయానని ఆమె అన్నారు. కొంతమంది మంత్రులు కార్మికుల భవిష్యత్తును తేల్చివేస్తుంటే, కార్మిక శాఖ ఏమీ చేయలేక పోతున్నదని విమర్శించారు. "అందరికీ పనిలభించే విధంగా ఒక కార్యక్రమాన్ని ఇంతవరకు కార్మికశాఖ రూపొందించలేకపోయింది. కనీస వేతనాన్ని నిర్ణయించి అమలు జరపలేకపోయింది. పరిశ్రమలపై అసలు కంట్రోలు వున్నట్లు లేదు" అన్నారు.

"పనివున్న వ్యక్తి కంటే పనిలేనివ్యక్తి వల్ల సమాజానికి ఎక్కువ ఇబ్బంది వుంటుందనే విషయాన్ని గుర్తించవలసిన సమయం వచ్చింది. ప్రతి పౌరునికీ పనిచేసే హక్కు సోషలిస్టు సమాజంలో వుంటుంది. అదే సోషలిజం విశిష్టత" అని చెప్పారు.

"బొగ్గు కార్మిక వేతనసంఘం చాలాకాలం క్రితమే తన సిఫార్సుల్ని ప్రభుత్వానికి అందించింది.

ప్రభుత్వం ఇంతవరకు ఆ సిఫారసులపై తన నిర్ణయాన్ని ప్రకటించలేదు. కాని బొగ్గు ధరలపై కంట్రోలు రద్దు చేసింది. దీని వెనుకవున్న మర్మం ఏమిటి? అని ప్రశ్నించారు.

కంట్రోళ్లు రద్దువల్ల చిన్న చిన్న గనుల యజమానులు కార్మికులకు హెచ్చు వేతనాలు ఇవ్వకుండా ఎగవేయడానికి సాకు దొరుకుతుంది.

తేయాకు కార్మికుల విషయంకూడా అంతే. తేయాకు ఎగుమతుల పనిని గురించి జాగ్రత్తగా పరిశీలించితే, తేయాకుపై కూడా ప్రభుత్వం కంట్రోలు లేదని ఎవరికయినా స్పష్టమవుతుంది.

ఈ ఎగుమతులు లండన్‌లో మార్కెట్టును కంట్రోలుచేస్తాయి. భారత మార్కెట్ అంటే వీటికి శ్రద్ధలేదు. ఫలితం కార్మికుల రిట్రెంచిమెంటు. ఈ రిట్రెంచిమెంటు ఆపటానికి కార్మికశాఖ ఏమి చేసింది? అని ప్రశ్నించారు.

గోరఖ్‌పూర్ లేబర్ కాంపును ప్రభుత్వం మూసివేయాలి. దానిని విహారానికి ప్రతిబింబంగా వుంచరాదని అన్నారు. సమ్మెలను విచ్ఛిన్నం చేయటానికి ఈ కాంపు ఉపయోగ పడుతున్నదని విమర్శించారు.

సీతారామదాస్ మాగారా, ఆర్. ఐ. యన్. టి. యు. సి. మాజీ అధ్యక్షుడు శ్రీ కాశీనాథ్ పాండే ఆమె మాటలను [illegible] శ్రీమతి బోస్ తన స్వరాన్ని హెచ్చించి "మీరు కూర్చొండి. నేను అనేక సంవత్సరాలుగా క్యాంపులను చూస్తున్నాను" అన్నారు.

(శ్రీమతి సుచేతా కృపలానీ (యు. పి. కాం.) మాట్లాడుతూ వెనుకవున్న [illegible]

(మిగతా 6వ కాలంలో)

గత మూడేండ్లలో ధరల సూచీ 87 పాయింట్లు పెరుగుదల

న్యూఢిల్లీ, జూలై 19

1950-1964 సంవత్సరాలమధ్య దేశంలో ధరల సూచీ 27 పాయింట్లు పెరగగా, గత మూడు సంవత్సరాలలో 87 పాయింట్లు పెరిగాయని కార్మికశాఖ మంత్రి శ్రీ యస్. యన్. మిశ్రా ఈరోజు లోక్‌సభలో చెప్పారు.

నెహ్రూ మృతిచెందిననాటికి దేశంలో ధరలసూచీ 127 పాయింట్లు. ఇప్పుడు 212 పాయింట్లు.

నెహ్రూ మృతికి ముందు 14 ఏండ్లలో 27 పాయింట్లు పెరిగితే, అనంతరం మూడేండ్లలో 87 పాయింట్లు పెరిగాయి.

"దీనివల్ల ఉద్యోగుల, కార్మికుల జీవన స్థాయి పడిపోయింది. డి. ఎ. పెంచినా, జీవనస్థాయి తరిగి పోవటం ఆగలేదు" అని మంత్రి అన్నారు.

కలకత్తా ట్రాం సర్వీసు ప్రభుత్వ వశం

కలకత్తా, జూలై 19

కలకత్తాలోని బ్రిటిష్ ట్రాం కంపెనీని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం నేటి సాయంత్రం 4.30 గంటలకు స్వాధీనం చేసుకొంది.

ఈ కంపెనీ మేనేజిమెంటు 3 సంవత్సరాలపాటు ప్రభుత్వ స్వాధీనంలో వుంచేందుకు అనుమతించే బిల్లును రాష్ట్ర శాసనసభ మొన్న శుక్రవారం నాడే ఆమోదించింది. ఆ బిల్లుకు ఈ రోజు ఉదయమే ఢిల్లీలో రాష్ట్రపతి ఆమోదం లభించింది.

రాష్ట్ర ప్రభుత్వం యీ కంపెనీ నిర్వహణకు శ్రీ ముఖర్జీ అనే అధికారిని అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. అతడు యీ రోజు సాయంత్రం 4.30 గంటలకు డాల్హౌసీలోని కంపెనీ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు.

కంపెనీ జనరల్ మేనేజరు [illegible]

(మిగతా 6వ పేజీలో)

పశ్చిమ బెంగాల్‌లో

ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితి పెంపుదల

కలకత్తా, జూలై 19

పశ్చిమబెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వం తన ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని 55 నుండి 58 సంవత్సరాలకు పెంచాలని నిశ్చయించింది.

[illegible]

విజయవాడలో అధిక ధరల సమస్యపై సదస్సు

విజయవాడ, జూలై 19

[illegible]

నాజర్-హుస్సేన్ చర్చలు పూర్తి

కైరో, జూలై 19

[illegible]

విజయవాడ సబ్ జైలులో ఖైదీలు [illegible] 12 మంది [illegible]

విజయవాడ, జూలై 19

[illegible]

రాష్ట్రమంతటా ఐ. ఎల్. టి. డి. కార్మికుల సమ్మె

గుంటూరులో బ్రహ్మాండమైన ప్రదర్శన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జూలై 19

ఐ. ఎల్. టి. డి. [illegible] గుంటూరులో ఐ. ఎల్. టి. డి. కార్మికులు నేడు [illegible] సమ్మె చేశారు.

[illegible]

హాహాకారం

[illegible], జూలై 19

[illegible]

విశాలాంధ్ర

వియత్నాం ప్రజలకు జేజేలు!

వియత్నాం ప్రజలకు మాన వాళి సంఘీభావాన్ని తెలియ జేసేం దుకు దినోత్సవాన్ని జరపాలని ప్రపంచ శాంతిసంఘం నిర్ణయిం చింది. ప్రపంచమంతా ఈరోజున వీర వియత్నాంకు నివాళులర్పిస్తు తుంది.

1954 జులై 20వ తేదీన జెనీవాలో జరిగిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం ఫ్రెంచి సామ్రాజ్యవాదులు వియత్నాం దేశాన్నుండి వైదొలగారు. వియత్నాం ప్రజల స్వయం నిర్ణయాధి కారం గుర్తించబడింది. దేశ విభజన తాత్కాలికమైనదిగానూ, శాంతియుత పరిస్థితులనంతరం ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సమైక్య ప్రభుత్వ స్థాపన కూడా ఆమోదించబడింది.

ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దీర్ఘకాల సాయుధ పోరాటం జరిపి జాతీయ విముక్తిని సాధించుకున్న వియత్నాం ప్రజలకు జెనీవా ఒప్పందం ద్వారా శాంతి చేకూరుతుందని, నాడు ప్రపంచమంతా ఆశించింది.

కాని 1955 ఫిబ్రవరిలోనే అమెరికన్ సామ్రాజ్యవాదులు మరల జోక్యం కలిగించుకున్నారు. అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అనుమతిని లెక్కచేయకుండా అమెరికన్ ప్రభుత్వం తమ సైనిక తండాను దక్షిణ వియత్నాంలో దించింది. తమ తాబేదారులను అధికారంలో వుంచేందుకు నాటినుంచి నేటివరకు అమెరికన్ సామ్రాజ్యవాదులు నానా గడ్డి కరుస్తున్నారు.

ప్రస్తుతం 5 లక్షల మంది సైన్యంతో అత్యంత ఆధునికమైన మారణాయుధాలతో, వేల కొలది విమానాలతో, ఏడవనౌకాదళం మద్దతుతో ఆ చిన్న దేశంపై అమెరికా దురాక్రమణ యుద్ధం సాగించుతోంది. కొరియా యుద్ధంలో సగటున నెలసరి ప్రయోగించిన బాంబులకు నాలుగురెట్లు బాంబులను అమెరికా వియత్నాంపై కుమ్మరిస్తోంది. నెలకు 68 వేల టన్నుల బాంబులతో మారణహోమం జరుపుతోంది.

దాదాపు 2400 విమానాలను, హెలికాఫ్టర్లను వియత్నాం యుద్ధంలో కోల్పోయినట్లుగానూ 7 వేల కోట్ల డాలర్లకు మించిన ధనాన్ని ఖర్చుచేసినట్లుగానూ అమెరికన్ ప్రభుత్వాధికారులే అంగీకరిస్తున్నారు. ఒక్కొక్క వియత్నాంగ్ గెరిల్లా సైనికుని చంపడానికి 3 లక్షల నుండి 3 లక్షల 50 వేల డాలర్ల వరకు ఖర్చవుతోందనీ అమెరికన్ సెనేటర్లే అంచనా వేస్తున్నారు.

ఇంత పెద్ద సైన్యాన్ని దించి, ఆ చిన్నదేశంపై మారణహోమం జరుపుతున్నా అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణ లక్ష్యం నెరవేరలేదు. అమెరికన్లు డబ్బు, శిక్షణ యిచ్చి 6 లక్షల తాబేదారి సైన్యాన్ని తయారుచేసినా దక్షిణ వియత్నాంలో తాబేదారీ ప్రభుత్వానికి సుస్థిరత చేకూరలేదు. కీలుబొమ్మ ప్రభుత్వాధినేతలుగా ఎందరిని మార్చినా ఒకడుకూడ ప్రజాభిమానాన్ని పొందలేదు.

దక్షిణ వియత్నాంలో నాలింట మూడువంతుల భూమి జాతీయ విముక్తి సైన్యం (వియత్కాంగ్) ఆధీనంలోనే వుండిపోయింది. కేవలం రేవు పట్టణాలు, పెద్ద నగరాలు మాత్రమే అమెరికన్ సైన్యాల రక్షణక్రింద తాబేదారీ ప్రభుత్వ వశంలో మిగిలాయి.

తమ పెత్తనం విఫలమయిందనే కుక్కబోతు తనంతో అమెరికన్ అధ్యక్షుడు జాన్సన్ విమాన బలగాలను ఉత్తర వియత్నాం ప్రజా రిపబ్లిక్‌పై బాంబులవర్షానికి పురికొల్పాడు. రెండేళ్ళుగా వేలకొలది విమాన దాడులు జరిగినా అమెరికన్ల దుర్మార్గం ఫలించలేదు. సోషలిస్టు దేశాల అండతో, సోవియట్ ఆయుధ సహాయంతో ఉత్తర వియత్నాం ప్రభుత్వం జయప్రదంగా అమెరికన్ విమాన దాడులను ఎదుర్కొంటోంది.

ఈమధ్యనే అమెరికన్ల విమాన స్థావరం దానాంగ్‌పై వియత్కాంగ్ దళాలు మెరుపుదాడిచేసి తీవ్రనష్టం కలిగించాయని వార్తలు వచ్చాయి. అమెరికన్లకు ఈ దాడివల్ల నష్టం దాదాపు 15 కోట్లు వుంటుందని కొందరు అంచనా వేస్తున్నారు.

అమెరికన్ అధ్యక్షుడు జాన్సన్ తానెప్పుడూ శాంతి సంప్రదింపులకు సిద్ధమేనంటూ ఒకవైపున చెబుతూనే, అదనపు బలాలను పంపేందుకు రెండోవైపున ప్రయత్నించుతున్నాడు. ఉత్తర వియత్నాంపై బాంబుదాడులను విరమించి, వియత్కాంగ్ ప్రాతినిధ్యాన్ని గుర్తించినపుడే రాజీ సంప్రదింపులు సాధ్యమవుతాయని ఉత్తర వియత్నాం ప్రజారిపబ్లిక్ అధ్యక్షుడు హోచిమిన్ తేటతెల్లం చేశారు.

సోషలిస్టు దేశాలు, ఆఫ్రో ఆసియా దేశాలు ఈ విషయంలో హోచిమిన్ సూచనలను బలపరుస్తున్నాయి. వీటికి అంగీకరించి విమానదాడులను విరమించుటమేగాక జెనీవా తరహా అంతర్జాతీయ సమావేశంలో శాంతియుత పరిష్కారానికి కృషిచేయాలని ప్రపంచ శాంతికాముకులందరూ కోరుతున్నారు. ఈ సూచనకు ఫ్రెంచి ప్రభుత్వమూ, మరికొన్ని పెట్టుబడిదారీ దేశాలుకూడ సుముఖంగా వున్నాయి.

స్టాక్‌హోంలో జరిగిన ప్రపంచ శాంతి కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ వియత్నాం ప్రతినిధులు పై ప్రతిపాదనలను పునరుద్ఘాటించారని తెలుస్తోంది. వీటి ప్రాతిపదికపై మాత్రమే వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కారం సాధ్యమవుతుంది.

దాదాపు పాతిక సంవత్సరాలుగా ఎడతెగకుండా జాతీయ విముక్తి పోరాటాన్ని వీరోచితంగా జరుపుతున్న వియత్నాం ప్రజలకు ప్రపంచ ప్రజలంతా నేడు ధన్యవాదాలర్పించుతారు. అమెరికా కబంధ దురాక్రమణ హస్తాలను ఛేదించడంలో వియత్నాం ప్రజల విజయాన్ని ఆకాంక్షించుతారు.

వియత్నాం వీరులకు ఇవే మా జేజేలు!!

విద్యా మంత్రిపై సభా హక్కుల తీర్మానం

హైదరాబాదు, జూలై 18

[illegible] ప్రాథమిక పాఠశాలను మూసివేసి, సమీపంలో వున్న పాఠశాలల్లో ఆ వసతి [illegible] విద్యాధికారికి ప్రభుత్వం ఆదేశం పంపిందని విద్యా మంత్రి శ్రీ టి. వి. రాఘవులు నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీ టి. యస్. మూర్తి సావధాన ప్రశ్నకు మంత్రి పై సమాధానం యిచ్చారు.

విద్యామంత్రిపై రెండు సభా హక్కుల తీర్మానాలు వచ్చాయని స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (సం. సో. పా) ఒక హక్కుల తీర్మానాన్ని, శ్రీ రత్నసభాపతి, శ్రీ టి. రామన్ (డెమొక్రసీ) మరొక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

విద్యామంత్రి తప్పు సమాచారం యిచ్చి సభ్యులను తప్పుదారి పట్టించారని రెండు తీర్మానాలలోను తెలియజేశారు.

తగిన వీధి విద్యార్థులకు ప్రభుత్వం నెలకు రు. 125/- నుంచి రు. 150 వరకు ఉపకార వేతనం యిస్తోందని మంత్రి సభలో చెప్పారని, శాసనసభ్యులు శ్రీ హాఫీజ్, శ్రీ రామచంద్రరావు, శ్రీమతి హేమలత గార్లను కూడా వారితో ఏకీభవించారని శ్రీ పిట్టి తెలియజేశారు.

అదే మంత్రి శాసనసభలో విధాన ప్రకటనను చేస్తూ అటువంటివారికి రు. 50/-లు మాత్రమే యివ్వాలని చెప్పారని అన్నారు.

కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల నియమకాలకు సంబంధించిన అంశంపై, ఆ సమస్య యింకా కోర్టులో వుందని విద్యా మంత్రి శాసనసభలో చెప్పారనీ, కాని ఆ సమస్యపై రెండు రిట్‌పిటీషన్లను హైకోర్టు కొట్టివేసిందని శ్రీ రత్నసభాపతి తెలియజేశారు.

శ్రీ హాఫీజ్ అబూ యూసఫ్ శాసనసభ్యులకు నెలకు రు. 250 తీసుకుంటున్నారనీ, ఆయన కొడుకు, [illegible] శ్రీ అహ్మద్ హుసేన్ (స్వ) చెప్పారు.

శ్రీయుతులు టి. నాగిరెడ్డి (మా), వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ), [illegible] (కమ్యూ), పి. వి. కె. రావు (స్వ) మాట్లాడారు.

జూలై 20 వరకు స్పీకరు తన రూలింగును వాయిదావేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్మిక నాయకుల అరెస్టు

ఆంధ్ర ప్రజల ప్రయోజనాలను అడుగడుగునా అలక్ష్యం చేస్తున్న కేంద్రప్రభుత్వ వైఖరికి నేడు రాష్ట్ర ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతూంది. ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయంలో లోగడ ఆంధ్ర ప్రజలలో అసంతృప్తి ఎంత తీవ్రరూపందాల్చిందీ, తమ ప్రాణాలనుకూడా లక్ష్యం చేయకుండా రాష్ట్ర ప్రజలు ఏవిధంగా తమ నిరసనను వ్యక్తం చేసిందీ వేరుగా చెప్పనవసరంలేదు.

కేంద్ర ప్రభుత్వం నాగార్జున సాగర్ ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చక ప్రాజెక్టు పని కుంటుపడే ప్రమాదం తెస్తున్నందున వేలాది ఇంజనీయర్లను, నిపుణులైన పనివారిని కార్మికులను నిరుద్యోగ దాడకి బలి చేస్తున్నందుకు నేడు తీవ్ర అసంతృప్తి వెల్లుబుకుతోంది.

కేంద్రఆర్థికమంత్రి శ్రీమురార్జీ దేశాయి ఇటీవల నాగార్జునసాగర్ వచ్చినప్పుడు తమ అసంతృప్తిని వెలిబుచ్చడానికి, ప్రాజెక్టుకు అదనపు నిధులు కోరడానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్మిక సంఘాలవారు శాంతియుత ప్రదర్శనలు జరపాలనీ, రాయబారం నడపాలనీ సంకల్పించారు.

జాతీయ ప్రాధాన్యం గల యీప్రాజెక్టు సత్వరనిర్మాణానికి కార్మికుల న్యాయమైన ప్రయోజనాలను కాపాడడానికిజరిగే ఈఆందోళనను కూడా ఆంధ్ర ప్రభుత్వం అణచివేయ బూనుకోవడం దారుణమైన విషయం.

శ్రీ మురార్జీ నాగార్జునసాగర్ రాకముందే శ్రీ మోటూరు పరంధామయ్య తదితర కార్మిక నాయకులను ప్రభుత్వం అరెస్టు చేయడం గర్హనీయం.

ఇప్పటికే వేలాది కార్మికులను, ఇంజనీర్లను రాష్ట్ర ప్రభుత్వం రిట్రెంచి చేసింది. మరి కొద్ది రోజులలోనే ఇంకా అనేక వేల మందిని నిరుద్యోగ పెనుభూతానికి అప్పగించనున్నది.

కేంద్ర ప్రభుత్వంనుండి అదనపు నిధులను రాబట్టి ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగించలేక ఉరుము ఉరిమి మంగళంమీద పడినట్లు ప్రభుత్వం ఉద్యోగులపైన కార్మికులపైన విరుచుకు పడుతూంది.

ఈ విధానాన్ని ప్రజాస్వామ్యవాదు లెవరూ హర్షించజాలరు.

ప్రభుత్వం ఈ అనుచిత వైఖరిని విడనాడుతుందనీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనివారల సంఘ నాయకు లందరినీ వెంటనే విడుదల చేస్తుందనీ ఆశిస్తున్నాం.

వేతన, డి. ఏ. స్తంభనకు వ్యతిరేకంగా

దేశవ్యాప్త ఐక్య కార్యాచరణ

పాలక వర్గం నిర్ణయించింది పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ పాపాలవల్ల పేరుకుపోయిన దుష్ఫలితాలు అనేగాక ఇక కార్మికవర్గం నెత్తిన పడుతుంది వేతనాలు. కరువుభత్యం, జీతాలు స్తంభింపచేస్తారు. ధరల పెరుగుదల మాత్రం ఆగదు. దీని ఫలితంగా కష్టజీవుల కరువు మారుతుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రుల మహాసభ, కేంద్ర ఆర్థిక మంత్రి చేసిన నిర్ణయం ఇది.

కేంద్ర ఆర్థికమంత్రి ప్రతిపాదనను అంతా ఆమోదించారు. బహుశా ఒక్క కేరళ ముఖ్యమంత్రి మినహా.

[illegible]

ధరల పెరుగుదలను అరికట్టగలమని చెబుతున్న కాంగ్రెసు నాయకత్వానికి అసలు సిగ్గు అనేది వుందా అని ప్రశ్నించవలసి వస్తున్నది. ఆహార మార్కెటు ప్రభుత్వ వశంలోలేదు. అది పూర్తిగా పెద్ద స్వాముల, దొంగ నిల్వదారుల, బ్యాంకుల చేతులలోకి పోయింది. నామ మాత్రంగాఉన్న కంట్రోళ్ళన్నీ ఎగిరిపోతున్నాయి. ఇంతకాలం కాంగ్రెసు ప్రభుత్వం నిర్మిస్తూవచ్చిన పెట్టుబడిదారీ ఉత్పత్తి, పంపిణీవ్యవస్థ మొత్తంగా తీవ్రమైన సంక్షోభంలోపడి, కుప్పకూలిపోయే స్థితిలోవుంది.

[illegible]

పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడిదారులు తమ వ్యవస్థ సంక్షోభంలో పడినప్పుడల్లా, ఆ సంక్షోభ భారాన్ని కష్టజీవుల నెత్తిపై కే నెట్టుతారు.

పెట్టుబడిదారులు సాగించే ఈ దాడులను ప్రతిఘటించి, పెట్టుబడిదారీ విశృంఖల దోపిడీనుంచి సమాజాన్ని కాపాడవలసిన పవిత్రబాధ్యత, కర్తవ్యం కార్మిక వర్గానిది. పెట్టుబడిదారీ వ్యవస్థనుకాదు, సోషలిస్టు వ్యవస్థను నెలకొల్పేంతవరకు కార్మికవర్గం ఈ పవిత్రబాధ్యతను, కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూనే వుండాలి.

[illegible]

ఎన్నికల అనంతరం ప్రజాతంత్ర శక్తులు, కాంగ్రెసేతర ప్రభుత్వాలు కార్మికవర్గంవైపు కష్టజీవులవైపు మొగ్గు చూపుతూ. విసిరిన సవాలును ఎదుర్కొనడానికి గుత్త పెట్టుబడిదారీ వర్గాలు ఒక్కటై, శ్రీ దేశాయిని ప్రభుత్వానికి వాస్తవ అధినేతగా నియమించాయి. కష్టజీవి ప్రయోజనాలను తీర్చే నిజమైన ప్రజాస్వామ్యం, సోషలిజం కోసం పోరాడే శక్తుల విజృంభణను అరికట్టడానికి ఎదురుదాడి ప్రారంభించాలని ఆ వర్గాలు నిర్ణయించాయి.

[illegible]

ఐక్య సంఘటనలలోను, వాటి ప్రభుత్వాలలోనుగల కార్మికవర్గ అనుకూల పక్షాలు, వ్యక్తులు ఈ ఎదురుదాడిని తాము కొనసాగించబోమని స్పష్టంగా నిరాకరించాలి. ఆయా రాష్ట్రాలలోతమ అందుబాటులోగలవనరులతోను, రాజ్యాంగాధికారాలతోను ఈ ఎదురుదాడిని ప్రతిఘటించడానికి మార్గాలు వెతకాలి. కేంద్రం యొక్క గుత్తపెట్టుబడుల రాజ్యాంగాధికార "నియంతృత్వాన్ని" రాష్ట్రాల యొక్క రాజ్యాంగాధికార "తిరుగుబాటుతో" ఎదుర్కోవాలి.

[illegible]

శ్రీ

ఎస్. ఏ. డాంగే

నక్సల్‌బరీలో మరో ఐదుగురు ఉగ్రవాదుల అరెస్టు

సిలిగురి, జూలై 18

నక్సల్‌బరీలోని మార్క్సిస్టు ఉగ్రవాదుల విధ్వంసకర కార్యకలాపాన్ని యధాగా సాగిస్తున్నారు. పోలీసులు అడవి ప్రాంతాలలోని ఉగ్రవాదుల కేంద్రాలపై దాడులుచేసి 5గురిని అరెస్టు చేశారు. 20 మందుగుండు విల్లమ్ములను, కత్తులను స్వాధీనపరచుకొన్నారు.

నక్సల్‌బరీ ప్రాంతంలో గత ఆరు రోజులుగా ఉగ్రవాదులు దాడులు జరిపినట్లు వార్తలు లేవు.

పార్లమెంటులోని నలుగురు జనసంఘ సభ్యులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ నాయకత్వాన ప్రస్తుతం నక్సల్‌బరీ ప్రాంతంలో పర్యటిస్తున్నారు.

పశ్చిమ బెంగాల్ పోలీసు ఇన్స్‌పెక్టరు జనరల్ కూడా ప్రస్తుతం అక్కడనే మకాం చేశారు.

నక్సల్‌బరీలో జరిగిన మొత్తం ఘటనల వివరాలు

నక్సల్‌బరీ ప్రాంతంలో మార్చి 3 నుంచి జూన్ 19 వరకు భూములను బలవంతంగా ఆక్రమించుకొన్న ఘటనలు మొత్తం 58 జరిగినవని పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ తెలిపారు. ధాన్యం దోపిడీచేసిన ఉదంతాలు 30 వరకు జరిగినవని, రెండు హత్యలు, ఒక వ్యక్తికి అపహరణ ఘటనలు జరిగినవని ఆయన వివరించారు.

413 ఘెరావోలు

మార్చి నుంచి జూన్ వరకు రాష్ట్రంలో మొత్తం 413 ఘెరావోలు జరిగినవని, వీటిలో 155 ఘెరావోలు కలకత్తాలోను కలకత్తా పరిసర ప్రాంతాలలోను జరిగినవని ఈ ఘెరావోల కాలపరిమితి ఒకగంటనుంచి 6 రోజుల వరకు వున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రంలో పోలీసులు సక్రమంగా పని చేయకుండా రాష్ట్రప్రభుత్వం చేసినదన్న విమర్శ పూర్తిగా నిరాధారమైనదని ముఖ్యమంత్రి శాసనసభలో పోలీసులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ తెలిపారు.

పోలీసుల దృక్పథంలో మార్పు

పోలీసుల దృక్పథంలో మార్పు తీసుకు రావడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని వివరించారు.

గతంలో పోలీసులు ప్రజలపట్ల యమ కింకరులవలె ప్రవర్తించేవారని, అవద్ధతికి స్వస్తి చెప్పి, ప్రజల మిత్రులవలె పోలీసులు వ్యవహరించేట్లు చూడడం తమ ప్రభుత్వ లక్ష్యమని శ్రీ ముఖర్జీ స్పష్టంచేశారు.

పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ కేంద్ర హోంమంత్రితో కలిసి, ఐక్య సంఘటన ప్రభుత్వాలు కూలద్రోయడానికి కుట్రపన్నుతున్నాడని ఐక్య సంఘటన సభ్యులు ఒకరు చేసిన ఆరోపణను ముఖ్యమంత్రి ఖండించారు.

పార్టీ సభ్యత్వం చేర్పించే గడువుపై శ్రీ రాజేశ్వరరావు వివరణ

న్యూఢిల్లీ, జూలై 18

జూలై 8వ తేదీన ఢిల్లీలో భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం పార్టీ సభ్యత్వం చేర్పించేందుకు గడువును జూలై నెలాఖరువరకు పొడిగించినదనడం సరికాదని, వివిధ రాష్ట్రాలనుంచి సభ్యత్వ జాబితాలు, సభ్యత్వ రుసుం పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరడానికి మాత్రమే గడువును జూలై ఆఖరువరకు పొడిగించారని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు తెలుపుతున్నారు.

సంతాన నిరోధక ఆపరేషన్‌కు రేడియో బహుమతి

న్యూఢిల్లీ, జూలై 18

సంతాన నిరోధక ఆపరేషన్లను చేయించుకున్నవారికి ట్రాన్సిస్టరు రేడియోలను బహుమతిగా ఇచ్చే విషయాన్నిగురించి ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ఈ విషయాన్ని ఆరోగ్యమంత్రి శ్రీ ఎస్. చంద్రశేఖర్ తెలియ చేశారు.

కుటుంబ నియంత్రణ పథకాన్ని గ్రామీణ ప్రజలలో వ్యాప్తిచేయటానికి ప్రస్తుతం ఇస్తున్న ధనరూప బహుమతులుగాక వేసక్టమి ఆపరేషను చేయించుకున్న ఏ వ్యక్తికైనా ఒక ట్రాన్సిస్టరును బహుమతిగా ఇస్తారు. ఈ పథకంకోసం ప్రస్తుతంకన్నా చౌకగా ట్రాన్సిస్టర్ రేడియోలను మన దేశంలోనే తయారు చేయటానికి జపాన్‌తో ఒప్పందానికి ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వ విరాళం

హైదరాబాదు, జూలై 18

పశ్చిమ గోదావరిజిల్లాకు చెందిన పోలీసు కానిస్టేబుల్ బి. వీరన్న కుటుంబానికి ప్రభుత్వం 5 వేల రూపాయలను బహూకరించింది.

శ్రీ వీరన్న ఆర్. టి. సి. సమ్మెకాలంలో స్టేట్ బస్సు నడుపుతూ నూజివీడువద్ద ప్రమాదంలో గాయపడినారు. ఎవరో ఆ బస్సుపై నాటుబాంబు విసిరారు. ఆయన నూజివీడు మిషన్ ఆస్పత్రిలో మరణించారు.

విజ్ఞాన శాస్త్రంలో ఖ్యాతి పొందిన ఆంధ్రుడు

శ్రీ వి. రామచంద్రరావు జీవిత విశేషాలు

[illegible], జూలై 17

[illegible]

క్రిందిస్థాయిలో వైద్య ఆరోగ్య విభాగాల విలీనం తప్పు

— శ్రీ గౌడ్ ప్రకటన

హైదరాబాద్, జూలై 18

వైద్య ఆరోగ్య విభాగాలు రెండింటిని క్రింది స్థాయిలోకూడా పూర్తిగా కలిపివేయడం తెలివైన పనికాదని తెలియజేస్తూ ఆంధ్ర ప్రదేశ్ మెడికోస్ల సంఘం కార్యదర్శి డాక్టర్ [illegible] గౌడ్ నేడు ఒకపత్రికా ప్రకటనలో తెలియజేశారు.

[illegible]

20వ తేదీనుండి టెలిగ్రాఫ్ రేట్ల పెంపుదల అమలు

న్యూఢిల్లీ, జూలై 18

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ ప్రతిపాదించిన నూతన టెలిగ్రాఫ్‌రేట్లు జూలై 20వ తేదీనుండి అమలులోకి వస్తాయి.

పెంచిన టెలిగ్రాఫ్ రేట్లప్రకారం 8 మాటల [illegible] టెలిగ్రాంకు రు 1.00 వసూలు చేయబడుతుంది. ప్రస్తుతం 10 మాటలకు రూపాయి వసూలు చేస్తున్నారు.

ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం [illegible] వసూలు చేస్తారు. అదనపు [illegible]లేదు.

కవితాగోష్ఠి

[illegible], జూలై 18

16-7-67వ తేదీ శనివారం సాయంత్రం [illegible] జరిగిన కవితా గోష్ఠిలో [illegible]

భువనగిరి తా॥ లో ఆకుమళ్లు, చేలు ఎండిపోతున్న దుస్థితి

సహాయ కార్యక్రమం అమలు జరపాలని అధికారులకు కమ్యూనిస్టు నాయకుల విజ్ఞప్తి

కొల్లూరు, జూలై 17

భువనగిరి తాలూకాలో గత రెండు సంవత్సరాల నుండి వర్షాలు లేక పంటలు పండలేదు. ఈ సంవత్సరం ఆషాఢ కార్తె అంతలో కొద్దిపాటి వర్షాలు అక్కడక్కడ పడినందున పుణాస పెట్టి వేశారు. నీటివసతి మళ్ళీ వర్షములేక ఎండాకాలం షూరితి ఫిరికి ఎండలు, వడగాడ్పులు వీయుటచే మొలకెత్తిన పైరులు ఎండిపోవుచున్నవి. [illegible]

[illegible]

తాలూకా కమ్యూనిస్టు కార్యవర్గం తీర్మానం

కొల్లూరు, జూలై 17

నల్లగొండజిల్లా భువనగిరి తాలూకాలో రెండేళ్ళుగా వర్షాలు సరిగా పడనందువల్ల ఈ యేడు కూడా ఇంతవరకు సరియైన వర్షాలు లేక, వేసిన చేలు, పోసిన ఆకుమళ్లు ఎండిపోయినందువలనూ, తాలూకాలో తక్షణమే కరువు నివారణ పనులు ప్రారంభించి, వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించాలని కోరుతూ భువనగిరి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

[illegible]

రేపల్లెలో తంతి తపాలా ఉద్యోగుల ఆందోళన

రేపల్లె, జూలై 17

రేపల్లెలోనున్న తంతితపాలా ఉద్యోగులు అందరూ 1-7-67 న సత్యాగ్రహ్ దినోత్సవం జరిపారు. [illegible] ది 8-7-67 నుంచి ది 12-7-67 వరకు నిరసన వారం పాటించారు.

ది 11-7-67 న కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఊరేగింపు జరిపారు. [illegible]

[illegible]

గొల్లపూడిలో హత్య కాంగ్రెసు ముఠా తగవుల ఫలితం

అప్పం జూలై 15

13-7-67 వ తేదీన సాయంత్రం 6 గంటలకు [illegible]

[illegible]

బాడంగి సమితిలో నెలల తరబడి జీతాలు రాక ఉపాధ్యాయుల దుస్థితి

బాడంగి, జూలై 17

(శ్రీకాకుళం జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ సూర్యనారాయణగారి అధ్యక్షతన బాడంగి జిల్లా పరిషత్ హైస్కూలులో 25-6-67 తేదీన బాడంగి సమితి ఏరియాలోని ఉపాధ్యాయుల జనరల్ బాడీ సమావేశము జరిగింది. [illegible]

2. నెలల తరబడి ఈ బాడంగి సమితి ఉపాధ్యాయులకు జీతాలు బట్వాడా చేయక పోవటం గురించి, చర్చించుటయూ, త్వరగా ఇప్పించవలసినదిగా సమితి అధికారను కోరుతూ తీర్మానించింది.

3. సంవత్సరముల తరబడి [illegible] త్వరగా ఇప్పించవలెనని తీర్మానించడమైనది. [illegible]

[illegible]

ఆర్. టి. సి. యూనియన్ నాయకులు శ్రీ రంగారావు సన్మానసభలో ప్రసంగిస్తున్న దృశ్యం: (పక్కన కూర్చున్నవారు శ్రీ మస్తాంమొహిద్దీన్ ఇన్సెట్ అంతర్గత ప్రధాన కార్యదర్శి శ్రీ రామకోటేశ్వరరావు).

సోవియట్‌లో జీవన ప్రమాణాల దినదినాభివృద్ధి

సోవియట్ పర్యటించి వచ్చిన శ్రీ ఆర్. పి. రంగారావు ప్రసంగం

విజయవాడ, జూలై 16

నిన్న సాయంత్రం 6 గంటలకు విజయవాడ ఎన్. జి. జి. ఓ. హోంలో, ఎ.సి.ఎస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. పి. రంగారావు గారు సోవియట్ యూనియన్ నుంచి తిరిగి వచ్చిన సందర్భంగా స్థానిక ఆర్. టి. సి. కార్మికులు సన్మానం ఏర్పాటు చేశారు. సన్మాన సభకు యూనియన్ అధ్యక్షులు శ్రీ మస్తాం మొహియుద్దీన్ (యం. యల్. సి.) అధ్యక్షత వహించారు. సభకు ఆర్. టి. సి. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

[illegible]

శ్రీ రంగారావు ప్రసంగం

[illegible]

కోనసీమలో చేనేత పారిశ్రామికుల ఆందోళన

ఆర్. డి. వో వద్దకు 500 మంది చేనేత పారిశ్రామికుల యాత్ర

విలసవిల్లి, జూలై 15

[illegible]

కడప జిల్లా పరిషత్తులో 150 మంది టీచర్లు తొలగింపబడే ప్రమాదం

సెక్షన్‌కు 60 మంది విద్యార్థులుండాలనే నిబంధనను పాటిస్తే వచ్చే అనర్థకం

కడప, జూలై 17

[illegible]

చేనేత మజూరీ సొగసుకు రు 2 లు పెరుగుదల

ఏలూరు ప్రాంతంలో మాస్టర్ వీవర్లకు చేనేత కార్మికులకు మధ్య ఒప్పందం

ఏలూరు, జూలై 16

[illegible]

14-7-67 న [illegible]

వోరి చేనేత సహకార సంఘం ఎన్నికలు

[illegible], జూలై 14

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా వోరి చేనేత సహకార సంఘం పాలకవర్గం ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ క్రిందివారు పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీ కాశిన చిన అప్పారావు, శ్రీ కుందూరు సత్యనారాయణమూర్తి, శ్రీ [illegible], శ్రీ [illegible] నరసింహమూర్తి, శ్రీ చింతా సూర్యనారాయణ[illegible], శ్రీ చింతా మార్కండేయ ప్రకాశరావు, శ్రీ చింతా సింహాచలం[illegible].

శ్రీ కాశిన చిన అప్పారావుగారు ఎన్నికైన అందరిలోకి అత్యధిక ఓట్లు పొందినవారు. శ్రీ కుందూరు సత్యనారాయణమూర్తి ప్రెసిడెంటుగాను, శ్రీ కాశిన చిన అప్పారావుగారు వైస్ ప్రెసిడెంటుగాను ఎన్నికైనారు.

నర్సాపురం చేనేత వారి ఇండ్ల స్థలాలు కలెక్టరుకు విజ్ఞప్తి

నర్సాపురం, జూలై 17

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం చేనేత కార్మికులకు తలదాచుకొనే నెలవులేక అద్దె ఇళ్ళలో వివరీతమైన అద్దెలు చెల్లిస్తూ ఒక్కొక్క ఇంటిలో 4, 5 కుటుంబాలవారు ఇరుకుగాను, మురికిగాను, పిల్లా పాపలతో జీవిస్తున్నారు.

[illegible] చేనేతవారికి [illegible] ఇవ్వాలని [illegible] నర్సాపురం వచ్చిన జిల్లాకలెక్టరుగారికి పిటీషన్ ఇచ్చి కోరటమైనది.

యీసత్తు విషయాలు సావధానముగా జిల్లా కలెక్టరుగారు విని తగు చర్య తీసుకుంటాననీ అన్నారు.

విద్యార్థి అధ్యాపక నిష్పత్తి పెంపువల్ల అనర్థం

కడప జిల్లా ఉపాధ్యాయుల నిరసన

కడప, జూలై 18

[illegible]

1. [illegible]

2. [illegible]

3. సెక్షనుకు 60 మంది విద్యార్థు లుండాలన్న జి. వో. మూలంగా కడప జిల్లా పరిషత్ పాఠశాలలలో దాదాపు 150 మంది ఉపాధ్యాయులు రిట్రెంచి అయ్యే పరిస్థితి యేర్పడినది. [illegible]

4. [illegible]

తాడేపల్లి వద్ద లారీ సైకిల్ ఢీ

ఒక వ్యక్తి మృతి

తాడేపల్లి, జూలై 17

[illegible]

వెల్లూరు సారసభలో న్యాయమంత్రి మహదేవన్ ప్రసంగం

వెల్లూరు జూలై 18

[illegible]

రేడియో

శుక్రవారం — జూలై 21

విజయవాడ

337.1 మీ. (840 కిలో సై.)

[illegible]

హైదరాబాద్ - (ఎ)

[illegible]

కడప

[illegible]

విశాఖపట్నం

[illegible]

హైదరాబాద్ - (బి)

[illegible]

మద్రాసు - (బి)

[illegible]

తూర్పు గోదావరిజిల్లాలో ఆహార విషమ పరిస్థితి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గోదావరిజిల్లా [illegible]

[illegible]

శ్రీ వరదా ప్రస్తావనం

[విశాలాంధ్ర విలేకరి]

[illegible]

పెద్దపట్టు ధాన్యాంతరలింపు

[illegible]

ఉత్తర వియత్నాంపై రెండు అమెరికా విమానాల ధ్వంసం

హనాయ్, జూలై 10

[illegible]

వియత్నాం సమస్య పరిష్కారానికి ...

[illegible]

రాజమండ్రి పేపరు మిల్లులో సూపర్ వైజరు అక్రమాలు

రాజమండ్రి, జూలై 18

[illegible]

కలకత్తాలో మేనేజిమెంటు వ్యతిరేక నిరసన

కలకత్తా, జూలై 18

[illegible]

కంబదూరు సమితిలో అధికారుల జాప్యం

కంబదూరు, జూలై 10

[illegible]

మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి పౌరసమితి ఏర్పాటు

విజయనగరం కమ్యూనిస్టు సమితి సూచన

విజయనగరం, జూలై 18

[illegible]

మురారి రంగస్థల నటుని మృతికి ప్రగాఢ సంతాపం

న్యూఢిల్లీ, జూలై 16

[illegible]

మధ్యప్రదేశ్ లో గజదొంగల వధ

[illegible]

తడుకువాగు ప్రాజెక్టును వెంటనే చేపట్టాలి

కడపజిల్లా యువజన సంఘం డిమాండ్

కడప, జూలై 17

కడపజిల్లా బద్వేలు తాలూకాలో 8000 ఎకరాలను సాగులోకి తీసుకురాగల తడుకు ప్రాజెక్టును చేపట్టాలని కోరుతూ జిల్లా యువజన సంఘ సహాయ కార్యదర్శి శ్రీ జి. అబ్దుల్ ఖాదర్ ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

[illegible]

మంగళగిరి వద్ద లారీతో ఆర్. టి. సి. బస్సు ఢీ

మంగళగిరి, జూలై 17

[illegible]

నేఫా ఎరింగ్ కమిటీ సిఫార్సులు

గౌహతి, జూలై 16

[illegible]

శాస్త్రవేత్తలకు శాంతి స్వరూప్ మెమోరియల్ బహుమతులు

న్యూఢిల్లీ, జూలై 16

[illegible]

పూర్వ యజమానిని మనువాడిన పిల్ల

[illegible], జూలై 16

[illegible]

అల్యూమినియం కంపెనీ అధ్యక్షుని నియామకం

[illegible], జూలై 16

[illegible]

ప్రముఖ ఆయుర్వేద వైద్యునకు శ్రద్ధాంజలి

విజయవాడ, జూలై 16

[illegible]

పీడకోళ్ళ సభ

[illegible]

పెద్దాపురం మున్సిపల్ టీచర్ల కోర్కెలు

అధికారికి వినతిపత్రం

పెద్దాపురం, జూలై 19

[illegible]

ప్రభుత్వనాయకత్వ మార్పుకు అనుగుణంగా సమాచార శాఖ

శ్రీ సంజీవయ్య అభిప్రాయం

[illegible], జూలై 16

[illegible]

వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, జూలై 18

విజయవాడ [illegible] 18-7-67 [illegible] ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో [illegible] 220½ [illegible])

		క్రొత్త	
	ధాన్యం	75 కి.	100 కి
సంకర్లు :	విజయవాడ రు.	37.13	49.50
..	కాకినాడ	37.13	49.50
..	[illegible]	37.13	49.50
అక్కుళ్ళు :	విజయవాడ	31.13	41.50
..	తాడేపల్లిగూడెం	31.13	41.50
..	కాకినాడ	31.13	41.50
..	ఆముదాలవలస	31.13	41.50
సన్న కృష్ణకాటుకలు :			
	తాడేపల్లిగూడెం	34.13	45.50
..	కాకినాడ	31.13	45.55
వన్నాలు :	ఆముదాలవలస	31.13	45.50
మొలకొలుకులు :	నెల్లూరు	37.13	49.50

	బియ్యం		100 కి
సంకర్లు :	విజయవాడ	క్రొత్త	78.02
..	కాకినాడ	..	78.02
అక్కుళ్ళు :	విజయవాడ	క్రొత్త	66.50
..	తాడేపల్లిగూడెం	..	66.50
..	కాకినాడ	..	66.50
..	ఆముదాలవలస		66.50
సన్న కృష్ణకాటుకలు			
..	తాడేపల్లిగూడెం		71.98
సంకర్లు :	[illegible]		78.02
వన్నాలు :	ఆముదాలవలస		78.02
మొలకొలుకులు	నెల్లూరు		78.02

పప్పుదినుసులు

కందులు	విజయవాడ	117.99
..	నంద్యాల	—
..	ఆదోని	146.37
